17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 24 జూన్ 2024 | పేజీలు 8

## మంత్రి సవితమ్మకు
# ఘనంగా స్వాగతం

### పలికిన రాప్తాడు మండల తెదేపా నాయకులు పంపు ఇంద్ర శేఖర్

**రాప్తాడు, మేజర్ న్యూస్ :**
పెనుగొండ ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిచిన కురుబ సవితమ్మ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసి మొట్టమొదటిసారిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా బెంగళూరు ఎయిర్ పోర్టు వద్ద రాప్తాడు మండల తెదేపా నాయకులు పంపు ఇంద్ర శేఖర్ ఆయన కుటుంబ సభ్యులు ,బీసీ వెల్ఫేర్, టెక్స్టైల్స్ అండ్ హ్యాండ్లూమ్ మంత్రి సవితమ్మకు ఘనంగా గజమాలతో స్వాగతం పలికి సత్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కురుబలకు ప్రాధాన్యత ఇచ్చి కురుబ సవితమ్మకు మంత్రి పదవి ఇవ్వడం



పట్ల కురుబలంత హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు రాష్ట్రాన్ని తెదేపా పార్టీ అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మొదలైన అవధూత
# శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో శాంతి దామంలో వెలిసిన అవధూత శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం జ్యేష్ఠ ఆదివారం శ్రీ అవధూత శ్రీ ఎర్రితాత 88వ ఆరాధన ఉత్సవాలు మొదలయ్యాయి. జ్యేష్ఠ బహుళ విదియ ఆదివారం ఉదయం స్వామివారి మూలవిరాట్ కు అభిషేకం నిర్వహించి పూలతో అలంకరించి నాందీ పూజ నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారికి గణపతిపూజ, గోపూజ, గంగపూజ, ధ్వజరోహణము, స్వస్తిపుణ్య హవాచనము రాత్రి నంది వాహన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగంం కిటకిటలాడింది.





# జీడిపల్లి రిజర్వాయరును పరిశీలించిన ట్రైనీ కలెక్టర్లు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :**
మండల పరిధిలోని జీడిపల్లి రిజర్వాయర్ ను ఆదివారం ట్రైనీ కలెక్టర్ల పరిశీలించారు. ట్రైనీ కలెక్టర్ల కళ్యాణి, పివిస్ జగన్నాథ్, హేమ వంశి, వినూత్న, షేఖావత్, భావనలకు ఆర్డిఓ రాణి సుస్మిత, హెచ్ ఎం ఎస్ ఎస్ ఎస్ ఈ దేశ్యనాయక్ జీడిపల్లి రిజర్వాయర్ సంబంధించిన వివరాలను ట్రైనీ కలెక్టర్లకు తెలియజేశారు. అనంతరం ట్రైనీ కలెక్టర్లు పంప్ హౌస్‌తో పాటు రిజర్వాయరును పరిశీలించి నీటి సామర్థ్యం, ఇన్ ఫ్లో అవుట్ ఫ్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ శివారులోని అరటి తోటను పరిశీలించి పంట పెట్టడానికి ఎంత పెట్టుబడి అవసరమవుతుంది. ఎంత దిగుబడి వస్తుందో వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అధికారుల వెంట తహసిల్దార్ హరినాథ్ రావు, ఆర్ఐ నగేష్, ఎస్ఐ శివ, వీఆర్వో లు ఎర్రి స్వామి, గోవిందప్ప, వెన్నెల చంద్ర, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.





## చెర్లోపల్లి గ్రామంలో
# పండుగ వాతావరణం...

### ఎమ్మెల్యే పరిటాల సునీత విజయంపై పెద్ద ఎత్తున సంబరాలు...

### మండల నాయకులందరికీ విందుభోజనం ఏర్పాటు చేసిన గ్రామస్థులు...

### అందర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ గడిపిన పరిటాల సునీత...

**రామగిరి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం, పోలేపల్లి పంచాయతీ, చెర్లోపల్లి గ్రామంలో ఆదివారం పండుగ వాతావరణం కనిపించింది. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత మళ్లీ గెలవడం, అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం అనంతరం తొలిసారి వచ్చిన నేపథ్యంలో గ్రామస్థులు పండుగ చేసుకున్నారు. పరిటాల సునీతను ప్రత్యేకంగా ఆహ్వానించారు. మండల నాయకులందరికీ పెద్ద ఎత్తున విందుభోజనం ఏర్పాటు చేశారు. ఎక్కడ చూసినా పరిటాల నినాదాలతో గ్రామం మొత్తం మారుమ్రోగింది. ఐదేళ్లుగా తాము కన్న కల మరోసారి నెరవేరిందని గ్రామస్థులు అన్నారు. ఎవరి కళ్లలో చూసినా ఆనందం కనిపించింది. ఇటు ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా అందర్నీ ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ గ్రామస్థుల మధ్య సందడి వాతావరణంలో గడిపారు. ఎన్నికల ముందు గ్రామానికి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో పరిటాల సునీతమ్మ సోదరుడు ధర్మవరపు మురళి మండల కన్వీనర్ సుధాకర్ నందగోపాల్ చర్లపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పదిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు బహుమతులు

### అందజేసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :** కడప నగరంలో తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ ఆధ్వర్యం లో ఆదివారం 10వ తరగతి పరీక్షా ఫలి తాల్లో మెరిట్ సాధిం చిన విద్యా ర్థులకు బహుమతుల అంద జేత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను తొగట వీర క్షత్రియ సంఘం సభ్యులు ఆహ్వానించడం జరిగిం ది. వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే



కందికుంట పాల్గొని పదో తరగతి నందు అత్యధిక మార్కుల సాధించి గెలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బహు మతులను సైతం అందజేశారు. సమావేశంలో

04

## ఒకటవ తేదీన జీతాల పెన్షన్ల చెల్లింపు చట్టబద్ధం చేయాలి

నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ

04

## నీట్ పరీక్షల్లో అవకతవకలు విద్యార్థులను వెనక్కు నెట్టాయి

ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ అనంతపురం జిల్లా

05

## జోనల్ స్థాయి స్కేటింగ్‌లో సత్తా చాటిన అనంత చిన్నారి

- స్వర్ణ పతకంతో మెరిసిన హీనా ఫైజా
- అత్యుత్తమ ప్రదర్శనతో అద్భుతం

08

## టైక్వాండో పోటీలలో
# మకర మాన్విత్‌కు బంగారు పతకం




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన జిల్లా ఓపెన్ టైక్వాండ్ పోటీలలో ఎస్ఎఫ్ స్కూల్ పాఠశాల విద్యార్థి మకర మాన్విత్ మంచి ప్రతిభ కనబరిచాడు. అండర్ 35 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపాల్ టీచర్లు మకర మాన్విత్ ను అభినందించినట్లు కోచ్ వెంకటేష్ తెలిపారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్



తాడిపత్రి మేజర్ న్యూస్

తాడిపత్రి పట్టణంలోని డాక్టర్ శ్యామప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివస్ వర్ధంతి ఆదివారంబిజెపి ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వై.రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని భగత్ సింగ్ నగర్ 16వ శక్తి కేంద్రం నందు ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జంగం రెడ్డి అంకల్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మాతృభూమి సేవలో నిజమైన యోధుడిగా శ్యాంప్రసాద్ కాశ్మీర్ విలీనం కోసం జరిగిన పోరాటంలో తన ప్రాణాన్ని తృణప్రాయంగా త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. శ్యామప్రకాష్ ముఖర్జీ ఆశ సాధన తో ప్రతి కార్యకర్త నడుచుకోవాలి అన్నారు. అప్పుడే ఆయనకు ఘన నివాళి సమర్పించినట్లు అన్నారు.కార్యక్రమంలో తాడిపత్రి అసెంబ్లీ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్ యాదవ్,తాడిపత్రి రూరల్ అధ్యక్షుడు రాంబాబు,ఓబీసీ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి శివ సంజీవ,చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి, చేనేత సెల్ జిల్లా కార్యదర్శి దాసు బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు భీమలింగ, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు నాగరాజు పట్టణ కార్యదర్శి మధు బాబు ఓబీసీ మోర్చా రూరల్ అధ్యక్షులు సుబ్బరాయుడు బిజెపి కార్యకర్తలు కుళ్లాయప్ప, మునయ్య, రమేష్, తరుణ్ కుమార్ అమర్నాథ్ బాబు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు...
### పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ :

అనంతపురం గుడ్‌షెపర్డ్ పాఠశాలకు చెందిన పూర్వపు విద్యార్థులు వారికి పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాలలో 1996లో 10వ తరగతి చదివిన విద్యార్థులు అందరూ కలిసి పూర్వపు విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. పూర్వపు విద్యార్థుల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శ్యామూల్, వంశీ, రూప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయులు అందరినీ సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఉపాధ్యాయుల విద్యా బోధనతోనే తాము ఇంతటి వారం అయ్యామని తెలిపారు.



## విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు...

అనంతపురం విద్య మేజర్ న్యూస్

నెలవారీ పోటీ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం అనంతపురం నేతాజీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాల్గొనేవారికి అక్కడికక్కడే టాపిక్స్ ఇవ్వబడ్డాయి. వక్తృత్వంలో సీనియర్ విభాగంలో సెయింట్ అగస్టిన్ స్కూల్‌కు చెందిన ఎస్.అరిబా ఆలం, జూనియర్ విభాగంలో ప్రతిభ హైస్కూల్‌కు చెందిన డి. సింధు ప్రథమ బహుమతి పొందారు. కార్యక్రమాన్ని రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు ప్రారంభించారు. న్యూస్ పేపర్లు, వివిధ సబ్జెక్టుల పుస్తకాలు చదివే అలవాటును విద్యార్థులు పెంపొందించుకోవాలని ఆయన కోరారు. పాఠ్యాంశాల్లో లేని సబ్జెక్టులను చదవడానికి రోజుకు



కనీసం అరగంట సమయం కేటాయించాలి. చుట్టుపక్కల ఉన్న ప్రతి విషయాన్ని విచారించడం మరొక అలవాటు. విషయ పరిజ్ఞానం పెంపొందించుకుంటూ సమాజాన్ని జాగ్రత్తపరిచేలా విద్యార్థులు ముందడుగు వేయాలి.కార్యక్రమంలో కన్వీనర్ ఎజి రాజమోహన్, కో-కన్వీనర్ ఎంఎన్‌టి రాజు, రసూల్, పి.చంద్రశేఖర్, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి ప్రభుత్వంలో
# పటిష్టమైన శాంతిభద్రతలు...
### అత్యాచారానికి పాల్పడిన 36 గంటల్లోనే నిందితులు అరెస్ట్..
### సీఎం చంద్రబాబు హోమ్ మినిస్టర్ అనితకు తెలుగు మహిళ నేత స్వప్న కృతజ్ఞతలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్

తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టమయ్యాయని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న అన్నారు. ఆదివారం స్థానిక అర్బన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రకాశం జిల్లా చీరాల మండలం చీపురుపాలెం గ్రామానికి చెందిన సుచరిత అనే మహిళ బహిర్భూమికి వెళ్లగా ముగ్గురు యువకులు ఆమె అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనిత దృష్టికి రాగానే వెంటనే స్పందించారన్నారు. ఘటన జరిగిన 36 గంటల్లోనే నిందితుల్ని అరెస్టు అరెస్ట్ చేశారని.. నిందితులు ఎవరైనా ఎంతటి వారైనా తప్పు చేస్తే శిక్ష పడుతుందన్న భయం టిడిపి ప్రభుత్వంలో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం అందజేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోమ్ మినిస్టర్ అనితకు స్వప్న కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు మహిళ పార్లమెంట్ ప్రచార కార్యదర్శి కంఠాదేవి, పార్లమెంట్ కార్యదర్శి మహేశ్వరి, నగర మహిళలు సుమలత పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



నారాలోకేష్ బాబు రాష్ట్ర హెచ్.ఆర్.డి .ఐ.టి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ ఆర్.టి.జి.మంత్రివర్యులుని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీమోహన్



## వైసిపి కార్యాలయ
# అక్రమ కట్టడంపై నిగ్గు తేల్చండి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్

సత్యసాయి జిల్లా కేంద్రంలోని విమానాశ్రయం ఎదురుగా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వైసిపి కార్యాలయ అక్రమ కట్టడాలపై నిగ్గు తేల్చాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఎయిర్పోర్ట్‌కు అతి సమీపంలో నిర్మించిన వైసిపి కార్యాలయాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, పేదలకు సెంటు స్థలం ఇవ్వడానికి వైసీపీ ప్రభుత్వానికి మనసొప్పలేదని, వైసిపి కార్యాలయాలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ కోట్లకు విలువైన భూములు ఆక్రమించి రాజకోటలను తలపించే విధంగా భవంతులు నిర్మించారన్నారు. పుట్టపర్తి ఎయిర్పోర్ట్ ఎదురుగా ఉన్న విలువైన స్థలాన్ని ఆక్రమించి రాజమహల్ ను నిర్మించారన్నారు. ఈ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని తెలిపిందన్నారు. ప్రభుత్వం ఈ అక్రమ కట్టడాలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బేకరీ నాయుడు, చెన్నప్ప, అంజి తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశనగ కాయలు తరలిస్తున్న
# ఐచర్ వాహనం పట్టివేత

తనకల్లు, మేజర్ న్యూస్ :



సబ్సిడీ విత్తన వేరుశ నగ కాయలను ఐచర్ వాహనంలో తరలిస్తు న్నట్లు పక్క సమాచారం కావడంతో ఎస్సై ధరణి బాబు మండలంలోని బిల్లా రి వాండ్లపల్లి వద్ద వాహనాన్ని అదుపు లోకి తీసు కున్నట్లు తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ తమకు పక్కా సమాచారం రావడం తో సబ్సిడీ విత్తన కాయల లోడ్ తో ఐచర్ వాహనంలో తరలిస్తుండగా పట్టుకో వడం జరిగిం దన్నారు. ఈ విష యాన్ని వ్యవసా య అధికారి శ్రీహరి నాయక్ తెలియజేశామని, పరిశీలించి ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ విత్తనకాయలుగా గుర్తించినట్లు పేర్కొ న్నారు. పట్టు బడిన వేరుశన కాయ లను గోదాముకు తరలిస్తు న్నట్లు ఏవో తెలిపారు. ఐచర్ వాహనం డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారించినట్లు ఎస్సై తెలిపారు.



అనంతపురం అంబేద్కర్ భవనములో ఉపాధ్యాయుడు ఎస్. రామా నాయక్ కి పదవి విరమణ ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు జి. మల్లికార్జున నాయక్, గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసులు నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకుడు మందల ఫకీరప్ప, గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొని టీచర్ రామా నాయక్ ని సన్మానం చేశారు.

● అనంతపురం విద్య మేజర్ న్యూస్

## డిఎస్సీలో పి.జి.టి. హిందీ పోస్టులను భర్తీ చేసి రాష్ట్రంలో దేశ అధికార భాష హిందీని కాపాడాలి...

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖామంత్రి లోకేష్ కు హిందీసేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి వినతి..**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన విధ్వంసంలో జి.వో.నెం. 117 విడుదలతో రాష్ట్రంలోని పాఠశాలలో నాణ్యమైన విద్య అందించలేని పరిస్థితికి తయారైందని పాఠశాల విలీనం వలన ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఉ పాధ్యాయులు విద్యార్థులకు సరైన న్యాయం చేయలేకుండా వున్నారని, చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్ళాలంటే చాలా కష్టమైందని దీనివలన తల్లిదండ్రులు ప్రవేటు పాఠశాలల వైపు చూస్తున్నారని కావున వెంటనే జి.వో.నెం.117ను రద్దు చేయాలని రద్దు ద్వార ఏర్పడిన ఖాళీలతోనే డిఎస్సీ నిర్వహించాలని హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ గైబువల్లి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ కు పత్రికా ముఖంగా విన్నవించారు. ఈ సందర్భంగా షేక్ గైబువల్లి మాట్లాడుచూ రాష్ట్రంలో మోడల్ స్కూల్స్, కె.జి.బి.వి.స్కూల్స్, వెల్ఫేర్ స్కూల్స్తో పాటు ఇంటర్ మీడియట్ వరకు ఉన్నతి కలిగిన పాఠశాలలో పి.జి.టి. హిందీ పోస్టులు లేని కారణంగా పదవ తరగతి తరువాత దేశ అధికార భాష హిందీ విద్యార్థులు చదవాలన్న అవకాశమే లేకుండా పోయిందని, ఇది ఒక రకంగా దేశ అధికార భాషను నిర్లక్ష్యం చేయడమేనని తెలిపారు. కావున డిఎస్సీలో పి.జి.టి. హిందీ పోస్టులు భర్తీ చేయాలన్నారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి యువకుడు, ఉన్నత విద్యావంతుడు అయిన నారా లోకేష్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి ప్రపంచ స్థాయిలో రాష్ట్రం నెం.1గా నిలిచే పనిచేస్తారని ఆశిస్తున్నామన్నారు.

# సూర్యచంద్ర ప్రభలపై ప్రసన్న వెంకన్న చిద్విలాసం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

అప్పలాయగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజైన ఆదివారం ఉదయం రాత్రి సూర్య, చంద్రప్రభ వాహనాలపై కొలువై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గోవర్ధనదారుడై ఆలయ మాడవీధుల విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం చంద్రప్రభ వాహనంపై స్వామివారి ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. తిరిగి రాత్రి చంద్రప్రభ వాహనాన్ని అధిరోహించి విహరిస్తూ స్వామివారు భక్తులను కనిగిరి చేశారు. కాగా ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్ల ఉత్సవముమూర్తులను వేడుకగా స్నాపన తిరుమలలో నిర్వహించారు.



స్వామి వారి వాహన సేవలో భక్త భజన కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ వాహన సేవలో ఆలయ ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, కంకణ భట్టర్ సూర్య కుమార్ ఆచార్యులు, విశేష సంఖ్యల భక్తులు పాల్గొన్నారు.





## నేడు స్వామి వారి రథోత్సవం.....

శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన సోమవారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 9 గంటలకు స్వామివారు రథారోహణం చేస్తారు. ఉదయం 9.25 నుండి 11 గంటల వరకు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.



## నేడు డయేరియాపై కలెక్టర్ సమావేశం

**అనంతపురం, మేజర్ న్యూస్ :**
సోమవారం, ఉదయం 10:00 గంటకు అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో డయేరియా, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని తప్పకుండా కవర్ చేయవలసిందిగా ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.





## రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్, చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత కలిసిన కలెక్టర్ పి.అరుణ్ బాబు, జెసి, ఎస్పి

**పుట్టపర్తి మేజర్ న్యూస్**

పెనుగొండ కు విచ్చేసిన రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత ఆదివారం సాయంత్రం ఆర్ అండ్ బి అతిథి గృహములో జిల్లా కలెక్టర్ పి. అరుణ బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్పీ మాధవరెడ్డి, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు







## వందన డాన్స్ అకాడమీ

# కూచిపూడి నాట్య చిన్నారులకు ఘన సన్మానం..

### ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించిన తాడిపత్రి చిన్నారులు

**తాడిపత్రి మేజర్ న్యూస్** : వందన డాన్స్ అకాడమీ కూచిపూడి నాట్య చిన్నారులకు బిజెపి తాడిపత్రి బిజెపి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. వందన డాన్స్ అకాడమీ కూచిపూడి విద్యార్థులు కేదార్నాథ్ దేవాలయంలో మైనస్ రెండు డిగ్రీల ఉష్ణోగ్రతలో ఎంతో ధైర్య సాహసాలతో దాదాపుగా గంటన్నర సమయం పాటు కూచిపూడి నాట్యం చేస్తూ లిఇండియా బుక్ ఆఫ్ రికార్డులి సాధించిన సందర్భంగా చిన్నారులను మరియు వారి గురు వర్యులు వందన , ప్రవీణ్ ని భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. అలాగే ఆ చిన్నారులపై ఆ పరమశివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేస్తూ మన తాడిపత్రి నియోజకవర్గానికి ఇంకా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పిల్లలను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి నియోజకవర్గ కన్వీనర్ చవ్వా రంగనాథరెడ్డి, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ నారాయణస్వామి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అమరవాణి,యువ మోర్చ పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్ రాజు కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి,యాడికి మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్, ఆంజనేయలుస్వామి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1వ తేదీన జీతాల, పెన్షన్ల చెల్లింపు చట్టబద్ధం చేయాలి

**117 జీవో రద్దు చేయాలి**

**తెలుగు మాధ్యమం కొనసాగేలా చూడాలి**

**యాజమాన్యం వారి పదోన్నతులు కల్పించాలి**

**గొలగండ్ల టీచర్ ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్య తీసుకోవాలి**

**నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

స్థానిక ఉపాధ్యాయ భవనం లో ఉమ్మడి అనంతపురం జిల్లా నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, ఒకటవ తేదీన జీతాల ,పెన్షన్ల చెల్లింపుకు చట్టబద్ధం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యా వ్యవస్థ నిర్వీర్యానికి కారణమైన 117 జీవో రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ వచ్చేవరకు యాజమాన్యం వారి పదోన్నతులు కల్పించాలని చెప్పారు. పాత పెన్షన్ విధానము పునరుద్ధరణ జరగాలని విజ్ఞప్తి చేశారు. కమిటీలతో కాలయాపన లేకుండా నేరుగా 12వ పి ఆర్ సి ని ప్రకటించాలన్నారు. పెండింగ్ బకాయిలన్నీ వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు జరగాలన్నారు. విద్యారంగంలోని పోస్టులను బోధనా రంగంలో వారిచే మాత్రమే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని చెప్పారు.కర్నూలు జిల్లాలో ఎన్నికల విధులకు హాజరు కాలేదని సస్పెండ్ కాబడిన వారిని వెంటనే రివోక్ చేయాలని అభ్యర్థించారు. కర్నూలు జిల్లాలో గొలగండ్ల ఉపాధ్యాయుని ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్య తీసుకోవాలని కోరారు. పటిష్టమైన విద్య, నాణ్యమైన విద్యాబోధనకు ఉపాధ్యాయులకు అదనపు విధులనుండి తప్పించాలని కోరారు.౦2 పాఠశాలలను ప్రజా పరిషత్ జూనియర్ కళాశాలలుగా మార్చాలన్నారు. జిల్లా కొక డైట్ కాలేజీ, హెచ్ఎస్ఇఎల్‌టిసి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రవేట్ సెక్టార్ కి సంబంధించి జీవో నంబర్ 1 ను పటిష్టంగా అమలు పరచాలన్నారు.విద్యాబోధన సక్రమంగా జరుగుటకు పాఠశాల పనివేళల్ని మార్చాల్సిన ఆవశ్యకతను విశ్లేషిస్తూ ప్రాథమిక పాఠశాలలు 9.15గంటలకు, ప్రాథమికోన్నత పాఠశాలలు 9.30 గంటలకు, ఉన్నతపాఠశాలలు 9.40 గంటలకు ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎం వేణుగోపాల్, రాష్ట్ర దనపు ప్రధాన కార్యదర్శి ప్రేమ నాథ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేంద్ర. రాష్ట్ర కార్యదర్శులు శేష పణి, నారాయణ నాయక్, రాష్ట్ర ఆడికన్వీనర్ బాలసుబ్రమణ్యం, అనంతపురం ఉమ్మడి జిల్లా నాయకులు పీవీ శ్రీనివాసులు, గోపాలప్ప, రామలింగయ్య, హనుమంతు, అక్కులప్ప, ఈరాలప్ప, ఖలందర్, అయ్యన్న, వెంకటరమణ, రాంభూపాల్ రెడ్డి, రాఘవేంద్ర, ముస్తాక్ అహ్మద్, ఇర్షాద్ అహ్మద్, శరత్ పామర్, ఆదిశేషయ్య, సత్యనారాయణ, వేణుగోపాల్, సుధాకర్, వెంకటేష్ బాబు, బాలాజీ, అయ్యన్న మరియు ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.







## మండల రెవిన్యూ అధికారులారా..

# మానవత్వంతో పనిచేయండి..

### పేద విద్యార్థులు అడిగిన వెంటనే కుల ఆదాయ ధ్రువీకరణ, ఓ.బి.సి సర్టిఫికెట్ ఇవ్వండి.

**పిల్లల భవిష్యత్ కు ఇచ్చే వాటికి కూడా అవినీతికి పాల్పడవద్దని విజ్ఞప్తి.**

**ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ లు చొరవ చూపాలని విజ్ఞప్తి.**

**రాజ్యాంగ పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు**

**రాష్ట్రంలోని రెవిన్యూ సిబ్బందికి విన్నపం...**

**అనంతపురం, మేజర్ న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభము సందర్భంగా విద్యార్థులు ప్రవేశం కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ను,కళాశాలలో ను, యూనివర్సిటీ లలోను,మెడికల్, ఇంజనీరింగ్, కేంద్రీయ విద్యా సంస్థల ప్రవేశం కోసం రిజర్వేషన్ వర్గాలకు చెందిన కుటుంబాల పిల్లలు వారికి అవసరమైన కుల,ఆదాయ, ఓ.బి.సి స్థానికత కు సంబంధించిన పత్రాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పిల్లలకు లేదా వారి తల్లిదండ్రులకు ఇవ్వాలని రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము. వీటిలో మీరు ఎలాంటి అవినీతి కి అవకాశం ఇవ్వకుండా కేవలం మానవత్వం తో పిల్లలను దీవించి మంచి మనసుతో అడిగిన వెంటనే ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని రాష్ట్ర లోని మండల రెవిన్యూ అధికారులకు రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. కొద్ది మంది అధికారులకు అనవసర మైన నిబంధనల తో విద్యార్థులను వారి తల్లిదండ్రులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయంలో వివిధ ప్రాంతాలకు సంబంధించిన విద్యార్థులు తమ దృష్టికి తీసుకుని రావడంతో ఈ ప్రకటన ఇవ్వడం జరుగుతుంది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ల పాత్ర కూడా చాలా ముఖ్యమని ఎందుకంటే మండల అధికారులకు సరైన మార్గదర్శకాలు ఇవ్వాలని రాష్ట్రంలో ఏ మండలం లోను విద్యార్థులకు ఇబ్బందులు కలిగించ కుండా సహాయం చేయాలని విజ్ఞప్తి.





# అట్టహాసంగా ప్రధానోపాధ్యాయులు ఎస్ రామానాయక్ పదవి విరమణ సభ...

**భారీ సంఖ్యలో హాజరైన ఉపాధ్యాయులు...**

**రామా నాయక్ సేవలను కొనియాడిన ప్రధానోపాధ్యాయులు ఎంఈవోలు ఉపాధ్యాయులు...**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

అనంతపురం నగర పాలక సంస్థ నందు ఎన్విఆర్ (నార్త్) నగరపాలక ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఎస్ .రామా నాయక్ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభను, స్థానిక అంబేద్కర్ భవనం నందు ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా అకడమిక్ కమిటీ చైర్మన్ కే. అశోక్ నాయక్ అధ్యక్షతన అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి, కోన కులశేఖర్ రెడ్డి, అనంతపురం ఆర్. ఐ. ఓ వెంకటరమణ నాయక్, అఖిలభారత బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చక్రి నాయక్, ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, కార్యదర్శులు మహమ్మద్ రఫీ, వెంకటసుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి.వి. ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, నగర శాఖ అధ్యక్షులు బి. నారాయణ నాయక్, ప్రధాన కార్యదర్శి హుస్సేన్ ఖాన్, ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర, ఎస్సీ ఎస్టీ ఎంఈఓ/ హెచ్ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గురు ప్రసాద్, గార్లదిన్నె ఎంఈఓ తార చంద్రనాయక్, ఎంఈఓ లు సుధాకర్ నాయక్, గోపాల్ నాయక్, ఓబులపతి ,కృష్ణా నాయక్, వాణి దేవి ,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ గోపాల్ నాయక్, పిఎస్ హెచ్ఎం లక్ష్మీనారాయణ ,ఓబులేసు, వైయస్సార్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులపతి, అశోక్ కుమార్ రెడ్డి, ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, జెఎస్డబ్ల్యూటిఏ రాష్ట్ర నాయకురాళ్ళ శోభామణి, విజయలక్ష్మి ,డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న, గిరిజన ప్రజా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున నాయక్, పి డీ, పి టి రాష్ట్ర అధ్యక్షుడు అక్కులప్ప, ఎస్ ఎల్ టి ఏ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆదిశేషయ్య, వేణు, అప్సస్ జిల్లా అధ్యక్షుడు ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ 41 సంవత్సరాల పాటు నిర్విఘ్నంగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించడం అనేది ఒక్క రామానాయక్ కే సాధ్యమైందని, ఆయన తన సర్వీసును అసాంతం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలోనూ.. ఉపాధ్యాయ సంఘ నేతగా ఉపాధ్యాయుల యొక్క వివిధ సమస్యలను పరిష్కరించడంలోనూ, ఎనలేని సేవలు చేశారని అంతేకాక సంఘ కార్యకర్తగా కూడా ప్రజలకు సేవలు చేస్తూ నిరంతరం కృషివలుడు గా పేరు పొందారని ప్రశంసించారు.

అంతేకాకుండా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి గా ఎన్నికయ్యారని ,వారి సేవా తత్పరతకు ఇది ఒక తార్కానమని వక్తలు ప్రశంసించారు. పదవీ విరమణ పొందిన ఎస్. రామానాయక్ ప్రసంగిస్తూ, తన జీవితం నిరంతరం విద్యార్థుల అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యలకై పోరాటానికి అంకితం చేశానని, అందుకే దైవం తన ఆణిముత్యాలు లాంటి ముగ్గురు పిల్లలకు సముచిత స్థానం కల్పించాడని, తన ఈ నలభై ఒక్క సంవత్సరాల సర్వీస్ కాలంలో సహకరించినటువంటి ఉన్నతాధికారులు, తోటి ఉపాధ్యాయులు, సంఘ నాయకులు ,శ్రేయోభిలాషులు, అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ లో ఉన్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు .విద్యార్థులు, బంధుమిత్రులు ,స్నేహితులు వందలాదిగా తరలివచ్చి దుస్సాలావలతో, పుష్పగుచ్చాలతో, పూలమాలలతో, ఘనంగా ఎస్. రామా నాయక్ ను సత్కరించారు. రామనాయక్ కుమారుడు, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్ అతిథులకు స్వాగతం పలుకుతూ.. సభను సమన్వయం చేసి విజయవంతం చేశారు.

# పదిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు బహుమతులు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం విద్యకు పెద్ద పీట జరుగుతోందని వివ రించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మరిం త కృషి చేస్తారని ఆ దిశగా ఇప్పటికే మంత్రి చర్యలు చేపట్టినట్లు వివరించారు. పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థు లకు బహుమతులు చేయడం అభినందనీ యమని కొనియా నోడారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు ఆ సంఘ నాయకులు గజమాల వేసి, దృశ్యా లువలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కడప జిల్లా తొగట వీర క్షత్రియ సంఘం నాయకులు, విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## టిడిపి మాజీ ఎమ్మెల్యే వెంకటరెడ్డి మృతి

### – ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ముదిగుబ్బ మండలం మలక వేముల గ్రామా నికి చెందిన టిడిపి మాజీ ఎమ్మెల్యే వెంకట రెడ్డి(87) ఆదివారం మృతి చెందారు. విష యం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆయన మృతి పై తమ ప్రగా ఢ సానుభూతిని తెలి పారు. తెలుగుదేశం పార్టీకి అనేక సేవలందించి అందరికీ సుపరిచితుడని, ఆయన మృతి చెం దడం చాలా బాధాకరమని వారు విచారం వ్యక్తం చేశా రు. వారి కుటుంబ సభ్యులను మాట్లాడి వారికి మనోధైర్యం చెప్పారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి, ప్రజలకు తీరని లోటని బాధను వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూ రాలని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి..



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : బీజేపీ ఎస్సీ మోర్చా అధ్వర్యంలో డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఆదివారం నగరంలో ఆంజినేయస్వామి దేవాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు హాజరై శ్యామాప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బీజేపీని స్థాపించి పార్టీ బలోపేతం కోసం చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గుడి ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సూర్య,అశోక్ రెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులుశివశంకర్, ప్రభుకుమార్,రంజిత్ కుమార్, ఇలియాజ్, రాజశేఖర్, శివతేజ , తదితరులు

### ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల బదిలీలు

## పారదర్శకంగా నిర్వహించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఉమ్మడిజిల్లాల ప్రాతిపదికన బదిలీలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తున్న సందర్భంలో ప్రభుత్వం శాఖలలోని అన్ని ప్రభుత్వశాఖల అధిపతులకు ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కటిక జయరాం, గౌరవ అధ్యక్షులు ప్రకాశ్ బాబు,ప్రదన కార్యదర్శి రాజరమేష్, ఉపాధ్యక్షులు హృషికేష్,లక్ష్మీనారాయణలు ప్రభుత్వానికి, ప్రభుత్వ శాఖ అధిపతులకు లేఖలు వ్రాయనున్నటు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటులో ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్షనర్ల పాత్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరువకూడదని నూతన ప్రభుత్వాన్ని కోరారు. యస్.సి. యస్.టి. ఉద్యోగులకు బదిలీల్లో అన్యాయం జరగకుండా పారదర్శకంగా బదిలీలు నిర్వహించాలని ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి ని కోరనున్నట్లు తెలిపారు. వెకెన్సీలప్రదర్శన, సీనియారిటీల విషయంలో తేడాలు, ఒత్తిళ్ళు లేకుండా శాఖధిపతులకు సూచించాలని ప్రభుత్వ ప్రధనకార్యదర్శిని కోరనున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఏ ఒక్క యస్.సి,యస్.టి. ఉద్యోగికి అన్యాయం జరిగినా రాజీపడబో మని ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్ల దృష్టికి తీసుకు పోవడానికి వెనుకాడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, పవన్ కుమార్, మనోహార్ ,డేవిడ్, కవితా, రామంజినమ్మ, సునీత, రజనికాంత్, ఆంజనేయులు, అనితా, శాంతకుమారి, నాగరాజు, ఆదిశేసు, సీన,రామకృష్ణ, నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.



### ఒకేషనల్ కోర్సులను

## పదవ తరగతి తర్వాత మాత్రమే పెట్టాలి..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : 9వ తరగతి నుండి ఒకేషనల్ కోర్సులు పెట్టాలని సర్వ శిక్ష అభియాన్ ఆదేశాలు జారీ చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ ఏ.ఐ.డి.ఎస్.ఓ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఈ. మహేష్ క్రింది పత్రిక ప్రకటన విడుదల చేసారు. ప్రపంచమంతటా అంగీకరించిన విద్యా సూత్రం ప్రకారం 10వ తరగతి వరకు విద్యార్థులకు ప్రకృతి, సమాజం గురించి మౌలిక విషయాలను బోధించాలి. అవసరమైన భాషలు నేర్పించాలి. సాహిత్య అధ్యయనాన్ని అలవాటు చేసి వ్యక్తిత్వ నిర్మాణానికి విలువలు పెంపొందించాలి. 10వ తరగతి తర్వాత మాత్రమే విద్యార్థి ఆసక్తి మేరకు జనరల్ అకాడమిక్ లేదా ఒకేషనల్ – టెక్నికల్ విద్యకు మళ్ళించాలి. అందుకు ఇప్పటికే ఐటీఐలు, పాలిటెక్నిక్లు ఉన్నాయి. అలా కాకుండా పదవ తరగతి లోపుగా అకాడమీ విద్యలో ఒకేషనల్ కోర్సులు పెడితే జ్ఞాన సమూపార్జన లక్ష్యం దెబ్బతింటుంది. విద్య కేవలం ఉపాధి లేదా ఉద్యోగం కోసం అనేది తప్పుడు అభిప్రాయం. అదే నిజమైతే ఇంత భారీ స్థాయి విద్యాలయాలు, యూనివర్సిటీలు ఎందుకు ఉన్నట్టు. కుట్టుపని, కార్పెంటరి, క్యాండిల్ మేకింగ్ కోసం కాదు విద్యా వ్యవస్థను తయారు చేసింది.

నిజానికి ఉద్యోగం అంటే ఏమిటి సమాజానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిని, సేవలను అందించడం. ఉత్పత్తి అనేది రెండు రకాలు భౌతిక వస్తువుల ఉత్పత్తి, బౌద్ధిక (భావాలు) ఉత్పత్తి. బౌద్ధిక (భావాలు) ఉత్పత్తి చాలా ముఖ్యం. భౌతిక వస్తువుల ఉత్పత్తికి ఉపయోగించే శాస్త్ర సాంకేతిక విజ్ఞానమంత బౌద్ధిక ఉత్పత్తి లేకుండా సాధ్యం కాలేదు. నేడు విద్యార్థులను కొన్ని ఒకేషనల్ టెక్నికల్ స్కిల్స్ నేర్చుకోవడానికి పరిమితం చేస్తే భవిష్యత్తులో బౌద్ధిక ఉత్పత్తిని ఎవరు చేస్తారు? అలాంటి విజ్ఞానం లేకుండా భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి జరుగుతుందా? నేడు భాషల అధ్యయనంపై పెద్ద దాడి జరుగుతోంది. కనీస భాషా జ్ఞానం లేకుండా పోతోంది. ప్రభుత్వ విధానాలు పిల్లలకి అటు తెలుగు, ఇటు ఇంగ్లీష్ ఏదీ సరిగ్గా నేర్పకుండా చేస్తున్నాయి. భాష కేవలం కమ్యూనికేషన్ మాత్రమే కాదు. మానవుల ఆలోచనకు భాష పునాది. భాషలోనే ఆలోచిస్తాం. భాషల అధ్యయనాన్ని దెబ్బతీస్తే ఆలోచనయే దెబ్బతింటుంది. కావున 10వ తరగతి వరకు జ్ఞానార్జన, భాషలు, వ్యక్తిత్వ నిర్మాణం తప్ప ఇక మరి ఏమి ఉండరాదు. కావున తక్షణమే 9వ తరగతి నుండి ఒకేషనల్ కోర్సులు పెట్టాలని సర్వ శిక్ష అభియాన్ జారీ చేసిన ఆదేశాలను విరమించుకోవాలని, అదేవిధంగా మాతృభాషలో కూడా విద్య బోధన ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్ చేస్తుంది.

## నీట్ పరీక్షల్లో అవకతవకలు విద్యార్థులను వెనక్కు నెట్టాయి

### – ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ అనంతపురం జిల్లా



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైద్య విద్యలో ప్రవేశాల కొరకు నిర్వహించే నీట్ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడం ,24 లక్షల మంది జీవితాలు అగమ్య గోచరంగా అవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా సేవ ఎడ్యుకేషన్ కమిటీ (AISEC )దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో భాగంగా అనంతపురం క్లాక్ టవర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రసంగించారు. వక్తులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీకవ్వడం గ్రేస్ మార్కులు కలపడం తదితర చర్యలు 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టివేశా యని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అసమర్ధత వల్లనే నీట్ పరీక్ష పత్రం లీక్ అవ్వడం జరిగిందని వెంటనే ఎన్ టి ఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యలో రాష్ట్రాలకు ఉన్న అధికారాలన్నిటిని కూడా కేంద్రీకృతం చేస్తూ దేశవ్యాప్తంగా ప్రవేశ పరీక్షల నిర్వహణ కొరకు కార్పొరేట్ సంస్థను ఏర్పాటు చేయడం సరి అయింది కాదని అఖిల భారత స్థాయి వైద్య ప్రదేశాల కొరకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ ద్వారా ప్రవేశాలు జరపాలని రాష్ట్రస్థాయిలో ప్రవేశాల కొరకు రాష్ట్ర ప్రభుత్వాలచే నిర్వహించే పరీక్షలు జరపాలని అప్పుడు మాత్రమే గ్రామీణ పేద విద్యార్థులు వైద్య విద్యలో ప్రవేశించడానికి ఆస్కార ఏర్పడుతుందని అన్నారు . ఈ ప్రశ్న పత్రం లీకేజీలో ఎన్‌టిఏలో ఉన్న ఉన్నత స్థాయి అధికారులు అదేవిధంగా కేంద్రంలో ఉన్నటువంటి రాజకీయ నాయకులు కారణమని ఈ మొత్తం బాగోతంపై సమగ్రమైన దర్యాప్తు చేయించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్ ఈ పి 20 20 లో భాగంగా విద్యారంగం మొత్తం భ్రష్టు పడుతున్నదని ప్రజా వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని విద్య కేవలం డబ్బున్నవాడికి మాత్రమే అన్నట్టుగా తయారైందని ఈ విధానం పోవాలంటే ఎన్‌ఈపి 20 20ని రద్దు చేసి విద్యావంతులు మేధావులతో కూడినటువంటి కమిటీని ఏర్పాటు చేసి ప్రజా ఆమోదమైనటువంటి విద్యా విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగరాజు నీలకంఠ శరణ్య నాయకులు సురేష్, చరణ్ రాజ్, చరణ్ తేజ్ , చంద్రిమ , గౌసియా, పద్మావతి, గౌతమి అదేవిధంగా తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును అగౌరవపరిచిన సీఎం చంద్రబాబు

### – ఆంధ్ర రాష్ట్ర ప్రజాసమితి పార్టీ ఉపాధ్యక్షులు డా.నల్లాని రమేష్ నాయుడు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ప్రజా తీర్పును అగౌరపరిచేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రవర్తించారని ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. నల్లాని రమేష్ నాయుడు విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు టీడీపీకి ఘన విజయాన్ని అందించి అధికారాన్ని కట్టబెట్టడంతో పాటు వైసీపీ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా ఘోరంగా ఓడిస్తూ సుస్పష్టమైన తీర్పును ఇచ్చారన్నారు. అందుకు అనుగుణంగా మొన్న అసెంబ్లీలో ఎన్నికైన శాసనసభ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుందన్నారు. మొదట రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, అనంతరం ప్రతిపక్ష హోదా ఉన్న పార్టీ నాయకుడు, ఆ తర్వాత రాష్ట్ర మంత్రులు, తదుపరి శాసనసభ సభ్యులు, అక్షర క్రమంలో ప్రమాణ స్వీకారం చేయాలన్నారు..కానీ ప్రజలు ప్రతిపక్ష హోదా ఏ పార్టీకి ఇవ్వడం ఇష్టం లేక సుస్పష్టమైన తీర్పును ఇచ్చారన్నారు. ప్రజా తీర్పును



గౌరవిస్తూ అదే ప్రకారమే ప్రమాణ స్వీకారం చెయ్యాలన్నారు. కానీ దానికి విరుద్ధంగా వైసీపీ ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డికి అక్షర క్రమంలో కాకుండా దానికి విరుద్ధంగా ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం సీఎం చంద్రబాబు నాయుడు కల్పించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును అగౌరపరచడమేనన్నారు. ఈ నిర్ణయం తీసుకోవడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను అవమానించారని రమేష్ నాయుడు అన్నారు. గడచిన అయిదు సంవత్సరాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి విధ్వంస పరిపాలన చేసి ప్రజలను నానా కష్టాలు పెట్టి ఇబ్బందులకు గురి చేయడంతోనే ఈ తీర్పు అని రమేష్ నాయుడు విమర్శించారు.

# మంత్రి సవితమ్మకు అడుగడుగునా అఖండ స్వాగతం





**-నినాదాలతో మారుమ్రోగిన బెంగళూరు విమానాశ్రయం**
**-టోల్ ప్లాజా నుంచి పెనుకొండ వరకు గజమాలలతో అఖండ స్వాగతం**
**-పెద్ద ఎత్తున పాల్గొన్న తెదేపా శ్రేణులు**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత శాఖ మంత్రి సవితమ్మకు తేదేపా శ్రేణులు అఖండ స్వాగతం పలికారు. మంత్రిగా బాధ్యత చేపట్టిన అనంతరం తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేస్తుండటంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున అఖండ స్వాగతం పలికారు. ఉదయం 9గంటలకు విజయవాడ నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకోగానే ఆమెకు స్వాగతం పలకడంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిందాబాద్, లోకేశ్ బాబు జిందాబాద్, పవన్ కళ్యాణ్ జిందాబాద్, పురందేశ్వరి జిందాబాద్, సవితమ్మ జిందాబాద్, సవితమ్మ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలతో మారుమ్రోగించారు. మండల ప్రదాన కార్యదర్శి అశ్వర్ధరెడ్డిల ఆధ్వర్యంలో మంత్రికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలకడంతో పాటు శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం భారీ కాన్వాయ్‌తో బాగేపల్లి వద్ద నున్న టోల్ ప్లాజాకు చేరుకోగా గజమాలలతో స్వాగతం పలికారు. అక్కడి నుండి పెనుకొండ వరకు ప్రతి పల్లెలో ఆమెకు తేదేపా శ్రేణులు స్వాగతం పలకడం జరిగింది. ఆమె నాయకులకు, కార్యకర్తలకు అభివాదం చేశారు. ఈ కార్యక్రమానికి గోరంట్ల మండలం నుండి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాలలో బెంగళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకొని అక్కడి నుండి ఆమెను అనుసరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ్‌రెడ్డి, మాజీ సర్పంచులు నిడుమామిడి, తిరుపాల్, నరేశ్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మీపతి, మైనార్టీ నాయకులు ఉమర్ ఖాన్, గిరిధర్‌గౌడ్, బొబ్బిలిరామ్మోహణ్, నరసారాం, కన్నారెడ్డి, రామంజినేయరెడ్డి, గంగిరెడ్డి, వార్డు మెంబరు నాగరాజు, బెల్లాల చెరువు చంద్ర, మనోహర్, నరసింహమూర్తి, హరీశ్‌రెడ్డి, వేణుగోపాల్, రమణ, శ్రీనివాసులు, నరసింహప్ప, మల్లాపల్లి శ్రీధర్, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఆర్డిటి నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో మంచు టీం విజేత



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్డిటి క్రీడామైదానంలో గత నాలుగు రోజుల నుండి జరిగిన ఫౌండర్ విన్సెంట్ ఫెర్రర్ లీగ్ మ్యాచ్లు ఆదివారం చివరి మ్యాచ్ జరిగింది . మ్యాచుల్లోటీం మాంచు , టీం విన్సెంట్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో టీం మంచో విజయం సాధించింది .మొదటగా బ్యాటింగ్ ఆడిన టీం విన్సెంట్ నిర్ణీత 25 ఓర్లలో 172 పరుగులు కి తొమ్మిది వికెట్లు కోల్పోయింది తర్వాత టీం మంచో ఆరు వికెట్లు కోల్పోయి 23.1 ఓవర్ల లో 173 లక్ష్యం చేదించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ జయరామ్ ఆర్గనైజర్లు శంకర్ దావాన్ , చందు, ఇర్ఫాన్ , అప్ప స్వామి మరియు బత్తలపల్లి ఆర్డిటి క్రికెట్ కోచ్ జయరాం ఈ టోర్నమెంట్ కి సహకారం అందించిన నడిమింటి షేక్ష ముఖ్య అతిథులుగా అనంతపూర్ డిస్టిక్ క్రికెట్ సెక్రటరీ మధు ఆచారి కోచ్ యుగంధర్ బత్తలపల్లి ఏటీఎల్ రుక్మానంద మరియు రీజినల్ డైరెక్టర్ ప్రమీల విచ్చేసి బహుమతులు అందజేయడం జరిగింది.

## చేనేత పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తాం

**- మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిచి మొదటిసారి జిల్లాలోని నియోజకవర్గానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమం ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం చేనేత, జౌళి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సవితమ్మకు తెలుగుదేశం నాయకులు సోమందేపల్లి లో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఆదివారం 12గంటలకు వచ్చి బెంగళూరు నుండి రోడ్డు మార్గాన సోమందేపల్లి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా పెనుకొండకు వెళుతున్న మంత్రి సవితమ్మకు కర్ణాటక బార్డర్ లోని బాగేపల్లి టోల్ ప్లాజా వద్ద నుండి స్వాగతం పలికేందుకు మండల తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు పూల బొకేలు అందిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. దారి పొడవునా అభిమానుల కేరింతలతో జాతీయ రహదారి మార్మ్మ మోగింది. భారీ ర్యాలీతో సోమందేపల్లికి చేరుకున్న మంత్రి సవితమ్మకు ఎన్టీఆర్ సర్కిల్ పెద్దమ్మ గుడి వద్ద పూజలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు పూర్వవైభవం వస్తుందని చేనేత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. చేనేత పరిశ్రమకు జీఎస్టీ తగ్గించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆపిల్ గజమాల సవితమ్మకు క్రేన్ ద్వారా వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అభిమానులు జై సవితమ్మ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళి



**ధర్మవరం మేజర్ న్యూస్..** డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ 71 వ వర్ధంతి సందర్భంగా ధర్మవరం భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో ఆదివారం అయన చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథి గా జిల్లా అధ్యక్షులు జి. యం శేఖర్, వక్త హ వేణుగోపాల్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి రోజులలో పడిన తప్పడడుగులలో కాశ్మీర్ సమస్య ఒకటి అని తెలియజేశారు. అప్పటికే భారత దేశం లో విలీనమైనటువంటి కాశ్మీర్ ని ప్రత్యేక రాష్ట్రం గా సృష్టించే కుట్ర మొదలైందని అన్నారు. ఈ విధానాన్ని వ్యతిరేకించిన శ్యామప్రసాద్ ముఖర్జీ ఇద్దరు ప్రధానులు రెండు జెండాలు రెండు పరిపాలన విధానాలు ఉండకూడదని వ్యతిరేకించారు. కాశ్మీర్ కోసం 370 ఆర్టికల్ రద్దు చేయాలని నినదించారు అని తెలిపారు.దీనితో దేశం వ్యాప్తంగా ఉద్యమాన్ని తలపెట్టిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ మే 11,1953 లో కాశ్మీర్ లో ప్రవేశించి న శ్యామప్రసాద్ ముఖర్జీ ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్భందించి ఆయన అనుమానస్పద మృతి కి కారణం అయింది అన్నారు.అయన ఆశించిన విధంగా నరేంద్ర మోడీ రెండవ సారి అధికారం లోకి వచ్చిన తరువాత 370ఆర్టికల్ ని రద్దు చేశారు అన్నారు.ఖండిత భారత అఖండత్వం కోసం బలిధానం చేసిన మొట్టమొదటి దేశం భక్తుడు శ్యామప్రసాద్ ముఖర్జీ అని అన్నారు.అంతిమ శ్వాస వరకు దేశం హితం కోసం పరితపించిన శ్యామప్రసాద్ ముఖర్జీ దేశం లో ఉండే ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయుడు అని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు సాకే. ఓబిలేసు,జింక చంద్రశేఖర్,అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి,చేనేత సెల్ రాష్ట్ర సభ్యులు గుండా పుల్లయ్య,శంకర చంద్రశేఖర్,పుట్లూరు నరసింహులు,జల్లా కార్తీక్,భక్తవస్థలం, నాగభూషణ,,గట్టు నాగరాజు, గంజి నాగరాజు, చింత మంజునాథ్, గరుగు మల్లికార్జున,నబిరసూల్, మిర్యాల అంజి,మహాలక్ష్మి, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగీరథ జయంతి వేడుకలు



**హిందూపురం మేజర్ న్యూస్:-** పట్టణంలోని ఆటోనగర్ బైపాస్ రోడ్ భగీరథ సర్కిల్ లో ఉప్పర సంఘం ఆధ్వర్యంలో భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రయత్నంలో చిత్తశుద్ధి అంకితభావంతో లక్ష్యం వైపు చేసే ప్రయత్నాన్ని భగీరథ ప్రయత్నం అంటారు, దివి నుండి భూమికి గంగను తీసుకొచ్చిన మహనీయులు మహర్షి భగీరథుడు అటువంటి భగీరథ సంతతికి చెందిన సగరులు ఉప్పరులు సమాజంలో ఆర్థికంగా,సామాజికంగా రాణించాలని పేర్కొన్నారు. అనంతరం మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతులు మోసి శివాలయంలో స్వామివారికి అర్పించారు.అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర ,తెలుగుదేశం పార్టీ నాయకులు డి.ఈ.రమేష్ కుమార్, నాగరాజు,లింగారెడ్డి సగర సంఘం నాయకులు కదిరప్ప, వెంకటరమణ, రామప్ప ,మహేష్ ,ఛాలెంజ్ రాముడు, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ నాయకులు కోటి సూర్యప్రకాష్ బాబు ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ సంధర్భంగా కోటి సూర్యప్రకాష్ బాబు మాట్లాడుతూ జాతి కోసం , జాతి నిర్మాణం కోసం , భావితరాల కోసం బలిదానం చేసిన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు , ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప ,బత్తలపల్లి ఉపసర్పంచ్ కోటి గోపినాథ్ ,సాకే గోపాల్ , కప్పల సుదర్శన్ ,రామచంద్ర , కప్పల రవి ,బిల్లే సురేష్ ,కొంక కాశప్ప , వడ్డే తిరుపతయ్య ,పరశురామ్ బాబు ,చంటి ,బ్యాళ్ల గంగాంధర్ ,కమతం సూరి , శాలివాహన వెంకటరమణ, యోగ తదితరులు పాల్గొన్నారు .



## సంయుక్త విజేతలుగా బ్లూమూన్, కోచింగ్ క్యాంపు జట్లు

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు ఆదివారం నిర్వహించిన క్రికెట్ పోటీలలో మొదట బ్యాటింగ్ చేసిన కోచిం గ్ క్యాంపు జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 120 పరు గులు చేశారు. సారథి తరుణ్ 25 పరుగులు చేశారు. దేదీప్, గోపి 2 నవదీప్ ఒక వికెట్ తీశారు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన బ్లూ మూన్ జట్టు కూడా 120 పరుగులు చేయ డం తో మ్యాచ్ టై అవడం తో సంయుక్త విజేతలుగా ప్రకటిం చారు. దేదీప్ 43 పరుగులు చేశారు. సంతోష్ 3 ఫర్హాన్ నందు, వేద చెరో వికెట్ తీసి రాణించినట్లు క్రికెట్ కోచ్ నజీర్ తెలిపారు

## ఘనంగా అంతర్జాతీయ ఒలింపిక్స్ దినోత్సవం



కదిరి, మేజర్ న్యూస్ : 1948వ సంవత్సరము నుండి ప్రతి ఏడాది జూన్ 23న అంతర్జా తీయ ఒలంపిక్స్ దినోత్సవం జరుపు పోవడం జరుగు తుంది. అందులో భాగంగా ఆదివారం కదిరి కరాటే ఫైటర్స్ ఆఫ్ స్ స్ స్పోర్ట్స్ అకాడమీ, వారియర్స్ కరాటే అసోసి యేషన్ ఆధ్వర్యంలో అంతర్జా తీయ ఒలంపిక్స్ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరి గింది. విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొ న్నారు. ఈ కార్యక్రమా నికి విచ్చేసిన చిన్నారుల తల్లిదండ్రు లు తమ తమ ఆనం దాన్ని వ్యక్తం చేస్తూ ఈ రోజుల్లో విద్యార్థులు విద్యతో పాటు పలు సాంస్కృతిక కళల యందు కూడా ప్రావీ ణ్యం సాధించాలని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చే సిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు కదిరిలో ఎంతో ఉన్నత విలువలతో క్రమశిక్షణతో వివిధ రకాలైన ప్రాచీన కలలై నటువంటి విద్యలను షేక్షావలి మాస్టర్ పట్టుదలతో దీక్షతో ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థిని అద్భుతంగా తయారు చేస్తున్నారు ఈ విద్యల ద్వారా పిల్లలు శారీరకంగా మానసికంగా ఎంతో ఉత్తేజలైతున్నారు. ఎన్నో రకాలైన మానసిక విషయాలకు దూరమవుతున్నారు పిల్లలందరూ మంచి ఆరోగ్యవంతు లుగా తయారవుతున్నారు. ఇందుకు ప్రతి ఒక్క తల్లిదండ్రులు షేక్షావలి మాస్టర్ ని అభినందించారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులర్పించిన బిజెపి నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్:- జనసంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బిజెపి మూల సిద్ధాంతకర్తల లో ఒకరైన డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ని పురస్కరించుకొని వారి బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని ఆదివారం నాడు బిజెపి రాష్ట్ర నాయకులు పిడి పార్థసారథి ఆధ్వర్యంలో లక్ష్మీపురం శక్తికేంద్రం నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ కాశ్మీర్ రాష్ట్రాన్నికి వున్నా ఆర్టికల్ 370 ద్వారా సంక్రమించే దేశ వ్యతిరేక హక్కుల రద్దుకై పోరాడి ఒక దేశం ,ఒకే ప్రధాని, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా అనే నినాదం కోసం అమరులైన వారి త్యాగాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది .ఈకార్యక్రములో బిజెపి పట్టాణ అధ్యక్షులు నాగేష్, నాయకులు నరసింహులు, మహేష్ నాయక్, మంజునాథ్, వినాయక్, తారకరామ పాల్గొన్నారు.



## జనసేన కదిరి ఇన్‌చార్జ్ భైరవ ప్రసాదుకు సన్మానం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా కదిరి జనసేనపార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి భైరవ ప్రసాదు నూ గాండ్లపెంట మండల కన్వీనర్ ఆధ్వర్యంలో ఆదివారం కదిరి పట్టణంలో గాండ్లపెంట మండలం సోమయ జులపల్లి గ్రామ జనసై నికులు సన్మానించారు. ఈ సందర్భంగా సోమాయజులపల్లి గ్రామ స్తులు మాట్లడుతూ రాష్ట్రంలో ఒక అరాచక పాలనకు చరమగీతం పాడిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ , కదిరి ఎమ్మెల్యే గా కందికుంట వెంకట ప్రసాద్ విజయానికి చేశారని కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగస్వాములైన మీకు సన్మానం చేస్తున్నా మని, అలాగే వారీ గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని అక్కడ లైన్ మన్ లేక విద్యుత్ సక్రమంగా రావడం లేదనీ , దాని వలన గ్రామస్తులు ఇబ్బందులూ పడుతున్నారని తెలియజే సారు. సమస్యపై స్పందిస్తూ ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారం



అయ్యేలా కృషి చేస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ రవీంద్ర నాయక్, పసుపులేటి సురేష్, రాహుల్,అనిల్,రఘు, వెంకట రమణ, ప్రతాప్, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి స్పందన

కదిరి, (అమడగూరు), మేజర్ న్యూస్ : శ్రీ మాతృశ్రీ వృద్ధా శ్రమం ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆది వారం మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశా లలో కర్ణాటక ప్రాంతం ( బెంగళూరు) సప్తగిరి మెడికల్ కాలేజ్ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషా లిటీ వైద్యశాల ఆధ్వ ర్యంలో మెగా వైద్య శిబి రం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి వివిధ రోగాలతో బాధ౦ దుతున్న వ్యాధిగ్రస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలతో పాటు, ఉచితంగా మందులు రోగులకు అంద జేశారు. అలాగే దాదాపు 200 మంది రోగులకు రూ 5 వేల రూపాయలు విలువ చేసే ఏకో, ఈసీజీ, తదితర వైద్య పరీక్షలు ఉచిత నిర్వహించారు. వివిధ రోగాలతో బాధపడుతున్న 20 మంది రోగులను బెంగళూరులోని సప్తగిరి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. అలాగే బీపీ షుగర్, వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలతో పాటు, మందులు పంపిణీ చేశారు. శిబిరం సప్తగిరి మెడికల్ కాలేజ్ రీసర్చ్ సెంటర్ సూపర్ స్పెషా లిటీ వైద్యశాల జనరల్ సర్జరీ (దివ్యార్క్), జనరల్ మెడిసిన్ (నేల్పటిల్),ఆర్థోపెడిక్ (శరత్ గౌడ),ఎకో టెక్నీషియన్స్ (అను ష్క,అశ్వర్య),అలాగే హాస్పిటల్ మేనేజ్మెంట్ ఆలూరి శేఖర్,జయవర్ధన్ గౌడ్,నాగేష్ కుమార్,



బెంగళూరు వారి సహకారంతో ఆమడగూరులో ఉచిత మెడికల్ క్యాంప్ మెగా వైద్య శిబిరం జడ్పీహెచ్ స్కూల్ లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు సామాజిక సేవకుడు అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షాహిద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారుక్ ఖాన్ అధ్యక్షతన స్కూల్ లో ఘనంగా జరిగింది.ఈ ఉచిత మెగా హెల్త్ లో భాగంగా సహాయ సహకారాలు, సేవలు అందించిన మంజుల వాణి, రాము, బి.మూర్తి, సూర్యనారాయణ (సూరి) మెడికల్,డి. అశోక్,సోమశేఖర్ ,టైలర్ రామంజులు, వి.రామంజి,హరి జేకేపల్లి,ఆశ్రమ నిర్వాహకురాల కుటుంబసభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## నేడు రైతులకు వేరుశనగ విత్తన పంపిణీ

కదిరి, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని సెరికల్చర్ కార్యాలయం వద్ద సోమవారం రైతులకు విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ అధికా రులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరై రైతులకు విత్తన కాయలు అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

కదిరి, మేజర్ న్యూస్ : భారతీయ జన సంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను కదిరి పట్టణంలో భార తీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇంతియా జ్ అహ్మద్ ఆధ్వ ర్యంలో నిర్వహిం చా రు. సందర్భంగా ఆయ న చిత్రపటం ఏర్పాటు చేసి పూల మాలలు వేసి ఘనం గా నివాళు లు అర్పిం చారు. భారతదేశానికి ఆయన చేసిన సేవల ను కొని యాడారు. కార్యక్రమం లో బిజె పి రాష్ట్ర తలు పుల గంగాధర్, నాయ కులు పాల్గొన్నారు.



## వరంగల్‌లో జూలై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతు

### - ఎంఈఎఫ్ జాతీయ నేత బండారు శంకర్

కదిరి, మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వ్యవ స్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష లాది మంది మాదిగ లతో జూలై 7 న వరంగల్ లో మాది గల ఆత్మగౌరవ కవాతు నిర్వహిస్తున్నామని ఎం ఈ ఎఫ్ జాతీయ అదన ప్రధాన కార్యదర్శి బండార శంకర్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల జీవితాల్లో మార్పు వస్తుందని, మాదిగలకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆయన అన్నారు. 2024 ఫిబ్రవరి 6,7,8 తేదీల్లో సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణపైన విచారణ జరిగింది. త్వరలోనే ఎస్సీ వర్గీకర ణపై అంతిమ తీర్పు రాబోతున్నది. తద్వా రా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు కావడానికి వీలవుతుం దని అన్నారు. ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలో ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు కూడా ఎస్సీ వర్గీకరణ చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తాను అధికారంలోకి వస్తే జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేసి, ఎస్సీ లోని అన్ని కులా లకు సామాజిక న్యాయం చేసే బాధ్యత తీసుకుంటా అని ఎన్ని కల ప్రచార సభల్లో కూడా చంద్ర బాబు నాయుడు చెప్పారు. బిజెపి సైద్ధాంతికంగా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉంది. ఈ తరుణంలో మాది గల



ఆకాంక్షలను మరింత బలంగా వినిపించేందుకు ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రచారం నిమిత్తం ఆదివారం కదిరిలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు గూనివాండ్ల ఆనంద్, రాష్ట్ర ఆర్గ నైజింగ్ సెక్రటరీ సాకేత్ మధు సూదన్, జిల్లా అధ్యక్షులు గూనివాండ్ల నాగేంద్ర నాథ్, నేతలు కొడవండ్ల నారాయణ స్వామి, పలక ఆంజనే యులు, ఓబులేసు, నాగభూషణం, మధు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మను సన్మానించిన

# కురుబ సంఘం నాయకులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మ్మను ఆదివారం వారి స్వగృహంలో కురుబ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మా నించారు. జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన కురుబలు పడుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకొని వచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం వెనుకబడిన అన్ని వర్గాల వారే సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుందని, అలాగే కురుబలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి ప్రభుత్వం తరపున సాయమం దేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి మల్లికార్జున తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

## 24న ప్రజా ఫిర్యాదులు స్వీకరణ

### - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు

పుట్టపర్తి, మేజర్ న్యూస్ : ఈనెల 24 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, పి అరుణ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రజల నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ ఎస్) ద్వారా చేపట్టనున్నట్టు తెలిపారు. గతంలో నిర్వహించిన స్పందన స్థానంలో పీజీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరి స్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయి లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# చురుకైన పాత్ర పోషించిన పీఆర్వోకు అభినందన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఎన్నికల సమాచారం ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ప్రజలకు అందించడంలో శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పీ ఆర్వో చూపిన ప్రతిభకు జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆయన్ను తన కార్యాలయంలో అభినందించారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రజలకు పోలీసులకు మీడియాకు వారధిగా ఉంటూ చురుకైన పాత్ర పోషించారని , పి ఆర్ ఓ పనితీరు బాగుందని ఆయన ప్రశంసించారు. మీడియా– పోలీసుల మధ్య వారధిగా ఉంటూ పోలీస్ శాఖ తరపున ఎప్పటికప్పుడు సమాచారం అందించడంలో కీలకపాత్ర వహించారని, జిల్లా ఎస్పీ ఆయన్ని ప్రశంసించారు. 2024 ఎన్నికల సందర్భంగా పోలీసుల ,కార్యాలయ సమాచారం ఎప్పటికప్పుడు మీడియా మిత్రులకు అందజేస్తూ సమర్థవంతంగా సేవలు అందించి పోలీస్ శాఖకు మంచి పేరు తెచ్చారని తెలిపారు. వెంకటేష్ కృషికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా మెమొంటోను ప్రశంసా పత్రం అందజేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి, చెన్నె కొత్తపల్లి,
యల్లనూరు, పుట్లూరు, యాడికి
పెద్దపప్పూరు, నార్పల, అమడగూరు

## జోనల్ స్థాయి స్కేటింగ్‌లో

# సత్తా చాటిన అనంత చిన్నారి

### – స్వర్ణ పతకంతో మెరిసిన హీనా ఫైజా – అత్యుత్తమ ప్రదర్శనతో అద్భుతం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జోనల్ స్థాయి స్కేటింగ్ పోటీలలో అనంతకు చెంది న చిన్నారి హీనా ఫైజా స్వర్ణ పతకం సాధిం చి జోనల్ స్థాయిలో ఔరా అనిపించింది. ఐదు నుంచి ఏడు ఏళ్ల విభాగంలో జోనల్ స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. తిరుపతి వేదికగా ఈనెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరిగిన జోనల్ స్థాయి స్కేటింగ్ క్రీడా పోటీలు అత్యంత వైభవంగా కొనసాగాయి. ఈ క్రీడా పోటీల్లో రింక్ స్క్వాడ్ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శనతో రెఫరీలను ఆకర్షిం చింది. ఆమె అద్భుతమైన ప్రదర్శనను చూసి ఆమెకు తొలి స్థానాన్ని అందించారు. అత్యం త చిన్న వయస్సులోనే వరుస విజయాలతో ఆమె దూసుకెళుతోంది. ఆమె ప్రదర్శన అత్యంత ఉత్కంఠ భరితంగా ముందుకు సాగుతూ ఉండడంతో అందరూ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత సమా జంలో క్రీడలతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించే అవకాశం పెద్ద ఎత్తున సాగుతున్న నేపథ్యంలో చిన్నారి ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. అనంతపురం నగరంలోని పాతూరుకు చెందిన ఈ చిన్నారి వరుస విజయాలు సాధించి రాష్ట్రం లోనే ప్రత్యేకంగా దూసుకెళ్తోంది. ఆమె ప్రదర్శనకు పతకాలు ఆమెకు స్వాగతం పలుకు తున్నాయి.

ఈ టోర్నీలో భాగంగా ప్రస్తుతం తిరుపతి టోర్నీ ముగియడంతో తరువాత నెల్లూరు, ప్రకాశం, కడప, అనంతపురం, కర్నూలు వేదికగా జోనల్ స్థాయి పోటీలను నిర్వహించనున్నారు. ఆయా జిల్లాలలో నిర్వహించే టోర్నీలలోనూ విజయం సాధించాలని కోరుతున్నారు. చిన్నారి అద్భుత ప్రదర్శనకు ప్రధాన కారణమైన కోచ్ నాగేంద్ర, అంజి లు చిన్నారిని అత్యంత ప్రతిభావంతురాలుగా తీర్చిదిద్దారు. వారి నేతృత్వంలో మరిన్ని పతకాలు సాధించాలని కోరుతున్నారు.






## పేద విద్యార్థులకు

# ఉచిత మెడికల్ కోర్సులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డాక్టర్ బొగ్గు సురేష్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులకు ఉచిత విద్యను అందించినట్లు ఆయన తెలిపారు. తొలుత 40 మంది విద్యార్థులకు ఫీజు లేకుండా సీట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇంటర్ పాసైన పేద విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2024– 25 బ్యాచ్ కు సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయని తెల్ల రేషన్ కార్డు కలిగిన విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజు రియంబర్స్మెంట్ చేయనుందని తెలిపారు. రెండు సంవత్సరాల కోర్స్ కు సంబంధించి, ఆప్తోమెట్రీ, ఆప్తల్ మిక్ టెక్నీషియన్, డి ఎం ఎల్ టి పారామెడికల్ కోర్సులు, దూర ప్రాంత విద్యార్థులకు తక్కువ మెస్ బిల్,కాలేజ్ మేనేజ్మెంట్ హాస్టల్ వసతి కల్పించనట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు సత్యమ్మ గుడి వద్ద గల అల్ట్రా విజన్ ఐ ఆసుపత్రి, అడ్మిషన్లకు సంబంధించి 6302404132 లో సంప్రదించి దరఖాస్తు స్వీకరించాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు, మెడికల్ విద్యపై ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో కూడాఈ ఇన్స్టిట్యూట్లో, 500 మందికి పైగా ఉచిత మెడికల్ కోర్సులు పూర్తి చేసుకున్నారని, విద్యార్థులు ఇంటర్ పాసైన సర్టిఫికెట్లు తీసుకువచ్చి సీటు నమోదు చేసుకోవాలని డాక్టర్ బొగ్గు సురేష్ కోరారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని ముదిరెడ్డిపల్లి అరవింద నగర్ అదేవిధంగా చౌడేశ్వరి కాలనీ లలో ఆదివారం నాడు భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు , బిజెపి మూల సిద్ధాంతకర్తలలో ఒకరైన స్వర్గీయ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశ సంక్షేమం కోసం ఒకే దేశం, ఒకే ప్రధాని, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా అనే నినాదంతో ముందుకు సాగి అమరులైన స్వర్గీయ శ్యాం ప్రసాద్ ముఖర్జీ పలువురికి ఆదర్శంగా నిలిచారని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎర్రమంచి మారుతి, పట్టణ అధ్యక్షుడు జయకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షుడు రవి, కార్యదర్శి సత్యనారాయణ, బిజెపి మహిళా నాయకురాలు అంజనమ్మ, బిజెపి సీనియర్ నాయకులు కిష్టప్ప, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగోపాల్, జిల్లా కార్యదర్శి సునీల్, జనసేన కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రమేష్, చౌడప్ప, గోపాల్, నటేష్ బాబు,రవి, లోకేష్, రాఘవ, రవి, రాము, సోము, బద్రి, వినయ్, విక్రం, మల్లీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

